## మూడు గంటల కరెంటుతో వ్యవసాయం చేయలేం



ఆత్మకూరు : కాంగ్రెస్ పార్టీ ధరణిని తీసేస్తే మా బతుకులు ఆగం కావడం ఖాయం. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నన్ని రోజులు మా బతుకులు చీకట్లేనే ఉన్నాయి. సీఎం కేసీఆర్ 24 గంటల కరెంటు ఇవ్వడం వల్ల ఎంతో సంతోషంగా వ్యవసాయాన్ని చేసుకుంటున్నాం. ఎప్పుడు పడితే అప్పుడు పొలాలకు నీళ్లు పెట్టుకుంటున్నాం. కాంగ్రెస్ 3 గంటల కరెంటు ఇస్తే ఒక మడి కూడా నీళ్లు పారవు. వ్యవసాయాన్ని వదిలి పెట్టుకోవాల్సిందే. అప్పటి కరెంటు కష్టాలు మళ్లీ రావొద్దు. రాత్రి పూట బావుల వద్ద జాగారాలు చేసినం. గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెసోళ్ల మాయ మాటలు వింటే మళ్లీ కష్టాలు మొదలైనట్లే. పొలాలు బీడు భూములుగా మారుతాయి. కాంగ్రెస్ పార్టీని ఎవరూ నమ్మరు. మళ్లీ కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయం.

**- మరిగిద్ద రాజేశ్వర్‌రావు, రైతు, చౌళ్లపల్లి**

## ధరణి పోతే మళ్లీ లొల్లులే



గీసుగొండ : ధరణి తీసేస్తే గ్రామాల్లో మళ్లీ గొడవలు మొదలైతయి. పైరవీకారులు, దళారులు రాత్రికి రాత్రి భూములను ఒకరి నుంచి ఇంకొకరి పేరున మార్చుతారు. తర్వాత డబ్బులిస్తేనే సరిచేస్తారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రోజు తహసీల్దార్ ఆఫీసు చుట్టూ తిరిగే వాళ్లం. పహాణి, పట్టా పుస్తకంలో పది కాలాలు ఉండేవి. అవి ఎప్పుడు మారుతుందో తెల్వని పరిస్థితి ఉండేది. సీఎం కేసీఆర్ ధరణి తెచ్చి మా భూములకు భరోసా ఇచ్చిండు. ఇప్పుడు ఎవరూ మా భూమిని మార్చే హక్కు లేకుండా చేసిండు. నేను వేలి ముద్ర వేస్తేనే నా భూమి మారుతుంది. ధరణి వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ తొందరగా అయితాంది. కాంగ్రెస్ వస్తే రోజు రైతు ఆఫీసు చుట్టూ తిరగాలే. ఆ బాధ మాకొద్దు.

**- మన్యం బాబురెడ్డి, రైతు, కొమ్మాల**





ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

## ఈవీఎంల కమిషనింగ్ జాగ్రత్తగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్**

హనుమకొండ, నవంబర్ 23 : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూంలలో ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను ఆమె పరిశీలించి మాట్లాడారు. ఈవీఎంలపై సీరియల్ నంబర్లు, అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తుల ఏర్పాటును సీసీ కెమెరాల ఎదుట పక్కాగా నిర్వహించాలన్నారు. కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి, ఈవీఎంల పనితీరు పరిశీలించాలన్నారు. రెండో విడుత ర్యాండమైజేషన్‌లో కేటాయించిన ఈవీఎం నంబర్లను, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్ ప్యాడ్లను ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించే ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్ నిర్వహణ తదితర అంశాల గురించి పరకాల, హనుమకొండ ఆర్డీవోలు శ్రీనివాస్, రమేశ్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సమస్యలు లేకుండా సరిచూసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, రిటర్నింగ్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఉన్నారు.

## నేడు ఎమ్మెల్యే చల్లా ప్రచారం

నడికూడ, నవంబర్ 23 : మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఉదయం నర్సక్కపల్లి, చౌటుపర్తి, ముస్త్యాలపల్లి, నడికూడ, సాయంత్రం ధర్మారం, కౌకొండ, సర్వాపూర్ గ్రామాల్లో ప్రచారం చేయనున్నట్లు పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు దురిశెట్టి చంద్రమౌళి, నందికొండ గణపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.



పట్టణంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసు బలగాలు

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

పరకాల, నవంబర్ 23 : ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలలని సీఐ జూపల్లి వెంకటరత్నం సూచించారు. మండలంలోని వెల్లంపల్లి, పట్టణ విలీన గ్రామమైన రాజీపేటలో పోలీసు కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోలీసుల ఆధ్వర్యంలో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు రవీందర్, శివకృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసాచారి

పరకాల, నవంబర్ 23 : బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడిగా పరకాల పట్టణానికి చెందిన డాక్టర్ సిరికొండ శ్రీనివాసాచారి నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసాచారి మాట్లాడుతూ తన సేవలు గుర్తించి జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మళ్లీ కేసీఆరే సీఎం కావాలి

- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- బీఆర్‌ఎస్ పార్టీలో పలువురి చేరిక

గీసుగొండ, నవంబర్ 23 : కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని పరకాల బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. గ్రేటర్ 15వ డివిజన్ మొగిలిచెర్ల గ్రామానికి చెందిన ఆదర్శ యూత్ సభ్యులు 100 మంది ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ యువత చేతిలోనే ఉందన్నారు. మోసపూరిత కాంగ్రెస్‌కు ఓటు వేసి జీవితాలను ఆగం చేసుకోవద్దన్నారు. యువత భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనన్నారు. గీసుగొండలో నిర్మించే టెక్స్‌టైల్ పార్కులో వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించే బాధ్యత తనదేనన్నారు. పార్టీలో చేరిన వారిలో కళాధర్, దయాకర్, సునీల్, శ్రీకాంత్,



గీసుగొండ : యువకులను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా



సంగెం : లక్ష్మారెడ్డికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

అరుణ్, రమేశ్, శ్రీకాంత్, రమేశ్, ప్రమోద్, శివ, రాజేశ్, రాజేందర్‌తో పాటు మరో 100 మంది ఉన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమి టీ మాజీ చైర్మన్ చింతం సదానందం, నాయకులు గజ్జి రాజు, కందుల శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రవణ్, ఉజ్వల్ పాల్గొన్నారు.

**కుంటపల్లి కాంగ్రెస్ నాయకుల చేరిక**

సంగెం : సంగెం మండలంలోని కుంటపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భగా వారికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేయవద్దని కాంగ్రెస్ పార్టీ వల్లే రుణమాఫీ నిలిచిపోయిందన్నారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. పార్టీలో చేరిన వారిలో జక్క కుమారస్వామి, వెంకటేశ్, వినయ్, రాజ్‌కుమార్, అశోక్, నాగరాజు, రాజు, బోల్ల మల్లేశ్, కత్తుల రాజ్‌కుమార్, ఆకుల ప్రశాంత్, జక్క రాకేశ్, వినయ్, గోపతి రోహిత్, బోయిన వికాస్, గోపతి యుగేంధర్, దుండి వినీత్, బోనాల కార్తీక్ ఉన్నారు. కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు కందకట్ల నరహరి, సర్పంచ్ కావటి వెంకటయ్య, గ్రామ అధ్యక్షుడు పురం శ్రీనివాస్, జాగృతి జిల్లా అధ్యక్షుడు యార బాలకృష్ణ, జున్న రాజుయాదవ్ పాల్గొన్నారు. అలాగే, మండలంలోని కాట్రపల్లి, ఎల్గూర్‌రంగంపేట గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీకి చెందిన వారు బీఆర్‌ఎస్‌లో చేరారు. కాట్రపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ మాజీ కార్యదర్శి, కాపులకనపర్తి సొసైటీ డైరెక్టర్ మాందాడి లక్ష్మారెడ్డికి ఎమ్మెల్యే చల్లా కండువా కప్పి ఆహ్వానించారు. ఆయనతో పాటు పార్టీలో చేరిన వారిలో యాదగిరి , ముదిరాజ్ సంఘం సభ్యులు చెక్క రాజేశ్, దండుగుల రాకేశ్, శివరాత్రి రాజు ఉన్నారు. అలాగే, ఎల్గూర్‌రంగంపేట గ్రామానికి చెందిన ఇమ్మడి అమృత–సమ్మయ్య, ఇమ్మడి భాస్కర్, బోనాల సతీశ్, ఇమ్మడి మైసయ్య ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు పులుగు సాగర్‌రెడ్డి, సర్పంచ్ పోతుల ప్రభాకర్, ఎంపీటీసీ పద్మా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శాబోతు శ్రీనివాస్ పాల్గొన్నారు.



దామెర : ఓగ్లాపూర్‌లో బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న నాయకులు

**బీజేపీ నుంచి చేరికలు..**

దామెర : మండలంలోని ఓగ్లాపూర్‌లో పలువురు బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఆకుల రవీందర్, నూనె రాజయ్య, కనుకుంట్ల కృష్ణమూర్తి, చంద్రమౌళి, మేడిపల్లి యాదగిరి, మేడిపల్లి శివ, నూనె చిన్నరాజయ్య, మహిళలు ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కేతిపల్లి సరోజనారెడ్డి, ఉపసర్పంచ్ ఆకుల కుమారస్వామి, కేతిపల్లి శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, పార్టీ మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ, బిల్లా రమణారెడ్డి, కిన్నెర రమేశ్, కీసర రమేశ్, పోగు రాజు, నల్ల సునీల్ పాల్గొన్నారు.

# చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం**

పరకాల/గీసుగొండ/ఆత్మకూరు, నవంబర్ 23 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టణంతోపాటు పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఒకటో వార్డులో కౌన్సిలర్లు మడికొండ సంతప్ కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. అలాగే, గీసుగొండలో పార్టీ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మన ఇంటి మనిషి ధర్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ దౌడు బాబు, నాయకులు కోటా ప్రమోద్, రాజేందర్, ఆనందం, రాజు, సునీల్ పాల్గొన్నారు. ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల, పెంచికలపేట, ఆత్మకూరు, గూడెప్పాడ్, కటాక్షపురం, పెద్దాపురం గ్రామాల్లో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు జిన్నా రామకృష్ణారెడ్డి, పూజారి రాము పటేల్, ఉపసర్పంచ్ వంగాల స్వాతీ భగవాన్‌రెడ్డి, ఎండీ అంకూస్, రేవూరి జయపాల్‌రెడ్డి, రేవూరి ప్రవీణ్‌రెడ్డి, టౌన్‌అధ్యక్షుడు పాపని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



పరకాల : ఒకటో వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



గీసుగొండ : ఇంటింటా ప్రచారం చేస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్



ఆత్మకూరు : నీరుకుళ్లలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు